www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

**అనుబంధ సంచిక**

శనివారం, 7 సెప్టెంబర్ 2024 పేజీలు : 4



## నవరాత్రి ఉత్సవాలకు

# ఏర్పాట్లు పూర్తి

**నేడు వినాయక చవితి**

- వాడవాడలా కొలువుదీరనున్న గణనాథులు
- అదిరిపోయే సెట్టింగ్‌లతో మండపాలు

వివరాలు 2 లో...

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /(అక్షరం న్యూస్ )

భాద్రపద శుద్ధ చవితిని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా శనివారం గజముఖనాథుడికి ఘనమైన పూజలు చేసేందుకు భక్తులు ఏర్పాట్లు చేశారు. దేవతల గణాధిపతి, తొలి పూజ్యనీయుడైన విఘ్నేశ్వరుడిని కొలిచే వేళైంది. విద్యుద్దీపాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబైన మండపాల్లో ప్రతిమలను ప్రతిష్ఠించనుండగా, నేటి నుంచి తొమ్మిది రోజుల పాటు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించేందుకు భక్తజనం సిద్ధమైంది. పూజకు కావాల్సిన సామగ్రిని కొనుగోలు చేసేందుకు ప్రజలు భారీ సంఖ్యలో మార్కెట్‌కు తరలిరాగా సందడి కనిపించింది

### మట్టి ప్రతిమలే మేలు

బంకమట్టితో రూపొందించే విగ్రహాల వల్ల పర్యావరణానికి ఎలాంటి హానీ ఉండదు. చెరువు దరిలో బంకమట్టికి కొదవ ఉండదు. ఈ మట్టితో చేతిలో ఇమిడే విగ్రహాలు మొదలుకొని, కంకబొంగులు, జనుపనార, గడ్డి, పీచు సాయంతో ఎత్తైన విగ్రహాలనూ రూపొందించవచ్చు. వీటికి సహజ రంగులు అద్దితే ఆకర్షణలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలకు ఏమాత్రం తీసిపోవు. ఈ మట్టితో విగ్రహాలను తయారు చేసినప్పుడు మట్టిలోని ధాతువులు మనుషులకు అంటుకొని ఆరోగ్యాన్నిస్తాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.



# రైతులు అధైర్య పడొద్దు..

- వరద బాధిత రైతులను కేంద్రం ఆదుకుంటుంది..
- కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్
- వరద ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు తుమ్మల, పొంగులేటి పర్యటన...

**ఖమ్మం /తల్లాడ (అక్షరంన్యూస్):** రైతులు అధైర్య పడొద్దని, ఆదుకునేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. రైతుకు ఏ కష్టం వచ్చినా ప్రతి ఒక్కరు అండగా నిలవాల్సిన అవసరం ఉందని అన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో మున్నేరు వరద తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. వరదలకు పంటలు దెబ్బతిన్నాయి, రోడ్లు ధ్వంసం అయ్యాయి, వేలాది మంది నిరాశ్రయులయ్యారు. పలువురు మృత్యువాత పడ్డారు. ఈ నేపథ్యంలో ఆయన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తో కలిసి ఏరియల్ సర్వే నిర్వహించారు. అనంతరం పాలేరు మెయిన్ కెనాల్ గండిపడటంతో దెబ్బతిన్న ఖమ్మం -సూర్యాపేట జాతీయ రహదారిని నాయకన్ గూడెం వద్ద పరిశీలించారు. పంట పొలాలను పరిశీలించి రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గండిపడిన పాలేరు కెనాల్‌ను మిగతా2 లో..

# జర్నలిస్టులకు ఎంపీ వద్దిరాజు చేయూత

- వరద బాధిత జర్నలిస్టులకు నిత్యవసరంల పంపిణీ...
- జర్నలిస్టు కుటుంబాలకు ఏ కష్టం వచ్చినా నేనున్నా..
- ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



**ఖమ్మం /తల్లాడ (అక్షరంన్యూస్):** జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా నేనున్నానని మరో సారి చాటిచెబుతూ రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వరద బాధిత జర్నలిస్టులకు చేయూతను అందించారు. భారీ వరద లకు ఖమ్మం లోని అనేక ప్రాంతాలు జలమయమై తీవ్ర నష్టానికి గురిచేశాయి. వరద దాటికి సర్వం కోల్పోయి మిగతా2 లో..

## ప్రకాష్‌నగర్ మున్నేరు వంతెనపై వాహనాల రాకపోకలు నిలిపివేత..

- బారీ వాహనాలు కరుణగిరి మున్నేరు వంతెన పై నుండి రాకపోకలు కొనసాగించాలి..
- ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ మోహన్ బాబు

2లో..



# నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

మట్టి వాసన కూడా ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లుతుంది. ఈ విగ్రహాలు నీటిలో వేసిన గంటలో కరిగిపోవడం వల్ల పర్యావరణానికి ఎలాంటి హాని ఉండదు.

**ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో పెనుముప్పు..**

యేటా వినాయక చవితి కోసం జిల్లాల్లో వేలాది ప్రతిమలు ప్రతిష్ఠిస్తారు. వీటిలో ఎక్కువ శాతం ప్లాస్టర్ ఆఫ్ పారిస్, ఇతర రసాయనాలతో చేసినవే పెడు తుంటారు. చివరి రోజున ప్రతిమలను భక్తులు నీటిలో నిమజ్జనం చేస్తారు. ఆ ప్రతిమల తయారీలో వినియోగి స్తున్న రసాయనాలు నీటిలో కరిగి కాలుష్యమవుతుంది. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, కృత్రిమ రంగులతో ఆకర్షణీయంగా తయారు చేసే భారీ విగ్రహాల వల్ల పర్యావరణానికి పెనుముప్పు వాటిల్లు తోంది. ఈ తరహా విగ్రహాల్లో జిప్సం, సల్ఫర్, పాస్పరస్, మెగ్నీషియంలాంటి మూలకాలు కలుస్తాయి. ఇవి నీటిలో సులువుగా కరగవు. పైగా నీరు భూమిలోకి ఇంకకుండా అడ్డుపడి భూగర్భ జలాల పెరుగుదలను నిరోధిస్తాయి. ఒక్క సారిగా వందలాది విగ్రహాలను వేస్తే నీటిలో ఆమ్లత్వం, భారలోహాల సాంద్రత పెరిగి చేపలు సహా ఇతర జలచరాలు చనిపోయే ప్రమాదముంది. మంచినీటి చెర ువుల్లో నిమజ్జనం చేయడం ద్వారా ఆ నీటిని తాగినవారికి శ్వాస, చర్మ సంబంధ వ్యాధులు వచ్చే ప్రమాదముంది. ఇక వేడుకల్లో చల్లుకునే కృత్రిమ రంగుల్లో కాపర్‌సల్ఫేట్, లెడ్‌ఆక్సైడ్, మెర్క్యూరీ సల్ఫేట్ లాంటి రసాయనాలు ఉంటాయి. ఇలాంటి సింథటిక్ రంగుల వల్ల కంటి చూపు కోల్పోయే ప్రమాదం కూడా ఉంది.

**పెద్ద ఎత్తున మండప నిర్మాణాలు..**

, పలు గ్రామ, మండల కేంద్రాములో పెద్ద ఎత్తున మండప నిర్మాణాలు చేశారు.. ప్రధాన కూడళ్లలో, ఆలయాల్లో భారీ విగ్రహాలను ప్రతిష్ట కు సిద్ధం చేశారు. వివిధ సైజుల్లో అన్ని హంగులతో, పలు రూపాల్లో ఉన్న విగ్రహాలు మండపాలకు తరలుతున్నాయి

**మార్కెట్ సందడి**

వినాయక విగ్రహాలను, తుమ్మి ఆకు, ఒనగాయ, పత్రహరితంతో పాటు పూజ సామగ్రిని కొనుగోలు చేశారు. వినాయకుని ఇష్టమైనటువంటి పండ్లను, ఆకులను కొనుగోలు చేశారు. జిల్లా కేంద్రంతో ఆయా మండలాల్లో, గ్రామాల్లో వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసేందుకు మండపాలను రంగు రంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు

గణనాథులను ఉరేగింపుగా తీసుకువచ్చి శనివారం సాయంత్రం మండపాల్లో నెలకొలపనున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి భజన కార్యక్రమాలు నిర్వ హిస్తారు. భక్తులు నవరాత్రులు, వినాయకుడికి మండపాల్లో ప్రత్యేక పూజలు చేసి చివరి రోజు స్థానికం గా ఉన్న చెరువుల్లో నిమజ్జనం చేస్తారు.

## ప్రకాష్‌నగర్ మున్నేరు వంతెనపై వాహనాల రాకపోకలు నిలిపివేత..



**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 6 (అక్షరంన్యూస్):** ప్రకాష్ నగర్ మున్నేరు వంతెన మరమ్మత్తులు నేపథ్యంలో వాహనాల రాకపోకలు నిలిపివేసినట్లు ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ మోహన్ బాబు తెలిపారు. ఇటీవల కురిసిన బారీ వర్షం / వరద ప్రవాహంతో ఖమ్మం నగరంలోని ప్రకాష్ నగర్ మున్నేరు వంతెన స్పాన్ బేరింగ్ పై నుంచి పక్కకు జరిగిందని, మరమ్మత్తుల నిమిత్తం వంతెన ఇరువైపులా గోడ నిర్మాణం చేపట్టి ఆర్ %డ% బి అధికారులు వాహనాల రాకపోకలను నిలిపివేయాలని అధికారుల సూచనల మేరకు నగరంలో ట్రాఫిక్ మళ్లించినట్లు తెలిపారు. అదేవిధంగా నగరంలోని కాల్వోడ్డు మున్నేరు వంతెనపై బారీ వాహనాలకు అనుమతి లేదని, బారీ వాహనాలు మొత్తం కూడా రాపర్తి నగర్ ,కరుణగిరి వంతెన పై నుండి రాకపోకలు కొనసాగించాలని సూచించారు. ట్రాఫిక్ పోలీసుల సూచనలు పాటిస్తూ ట్రాఫిక్ మళ్ళింపుకు ప్రజలు సహకారించాలని విజ్ఞప్తి చేశారు.

## జర్నలిస్టులకు ఎంపీ వద్దిరాజు చేయూత

(మొదటి పేజీ తరువాయి)



కట్టుబట్టలే మిగిలిన పరిస్థితుల్లో పలువురు వరద బాధిత జర్నలిస్టుల కుటుంబాలకు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. వద్దిరాజు రవిచంద్ర నివాసంలో శు క్రవారం పలువురు జర్నలిస్టులకు నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ జర్నలిస్టుల కుటుంబాలకు ఏ సమస్య వచ్చినా తను ఉన్నానని, గతంలో కూడా అనేక సందర్భాలలో జర్నలిస్టులకు తన వంతు సహాయ సహకారాలు అందించడం జరిగిందని, భవిష్యత్తులో కూడా జర్నలిస్టులకు ఏ కష్టం వచ్చినా తన వంతు సహకారం ఉంటుందన్నారు. వరదల వల్ల తీవ్ర నష్టం వాటిల్లిందని, వారికి చేదోడు వాదోడుగా అండగా ఉండాలన్న సంకల్పంతో వరద బాధితులకు ఉడత భక్తిగా తన వంతు సహాయం చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యు జే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి కె. రామనారాయణ, టి యు డబ్ల్యు జె (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి,డబ్ల్యు జే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాటేటి వేణు, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు సివిఆర్ శ్రీను, నగర అధ్యక్షులు యలమందల జగదీష్, యూనియన్ నగర అధ్యక్షులు బి. రాఘవ, (ఐజే యు) నగర ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్ , జిల్లా నాయకులు అమ్మ ఉపేందర్, రాజు, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొ ప్పల రాంబాబు, వెంకటకృష్ణ, సాయి, ఉత్కంఠం శ్రీను, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# వీరన్న ఆలయ అభివృద్ధికి ప్రతిపాదనలు





**- మంత్రి సహకారంతో వీరన్న ఆలయ అభివృద్ధి**
**- త్వరలో ముఖ్యమంత్రిని కలువనున్న ఆలయ అధికారులు**

**హనుమకొండ/భీమదేవరపల్లి/సెప్టెంబర్ 06(అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి ఆలయ అభివృద్ధి పనులకు అధికారులు ప్రతిపాదనలు తయారు చేసారు. రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో ఇప్పటికే దేవాలయ ప్రాంగణంలో ధ్యాన మందిర నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలని విన్నవించేందుకు సిద్ధమయ్యారు. ప్రతిపాదనలలో కొత్తకొండ గుట్టపైకి ఘాట్ రోడ్డు, గుట్టపై భక్తులకు సౌకర్యాల ఏర్పాటు, గుడి ప్రధాన ద్వారం వద్ద ఐదు అంతస్తుల రాజ గోపురం, పక్కనే ఉన్న లక్ష్మీ గణపతి, అంజనేయ స్వామి గుడిలకు సాలహారం, స్వామి వారి ప్రసాదం తయారు చేసేందుకు వంటశాల, ఉత్తరం వైపు నందిని జరిపి కళ్యాణ మండపం నిర్మాణం, ఆలయం చుట్టు ప్రహారీ, శిథిలావస్థలో ఉన్న గదులను తొలగించి ఓపెన్ డార్మెటరీ హాల్ నిర్మాణం, నవ గ్రహాల వద్ద మండపం తొలగింపు, క్యూలైన్ ల క్రమబద్ధీకరణ, ఇరువై గదుల షాపింగ్ కాంప్లెక్స్, ఎల్కతుర్తి సెంటర్ లో నంది శిలా విగ్రహం, మల్లంపల్లి, ములుకనూరు వద్ద స్వాగత తోరణాల నిర్మాణం, గుడి చుట్టు డబుల్ సిసి రోడ్డు సెంట్రల్ లైటింగ్, తాత్కాలిక దుకాణాల గద్దెలపై సిసి ఫ్లోరింగ్, సర్వే నంబర్ 12లో 20 వసతి గదుల నిర్మాణం, గెస్ట్ హౌజ్, దేవాలయంలో నిత్యా అన్నదాన కార్యక్రమం, దేవాలయ సమీపంలో భక్తుల సౌకర్యార్థం బస్టాండ్ నిర్మాణం, నక్షత్ర మాలధారణ ఇరుమూడికి ఓపెన్ హాల్ నిర్మాణం, దక్షిణం, పడమర ద్వారాల వద్ద మూడంతస్తుల రాజగోపురం నిర్మాణం, చైర్మన్, ఈఓ ఛాంబర్ల గదుల నిర్మాణం, విఐపి సూట్ గదులు, ఐదు సులబ్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసారు. త్వరలో మంత్రి పొన్నం ప్రభాకర్ సారథ్యంలో ఆలయ కార్యనిర్వహణాధికారి, అర్చక బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలువనున్నారు.

# రైతులు అధైర్య పడొద్దు..






(మొదటి పేజీ తరువాయి)

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి పరిశీలించారు. పాలేరులో శుక్రవారం జవహర్ లాల్ నెహ్రూ నవోదయ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ పాల్గొని రైతుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వరదలు ఏ మేరకు నష్టాన్ని చేశాయో కేంద్ర మంత్రులకు వివరించి రైతులు కన్నీటి పర్వతమయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ మాట్లాడుతూ.. భారీ వర్షాలకు జరిగిన నష్టాన్ని పరిశీలించడం జరిగిందని, సాగులో ఉన్న పంటలు తీవ్రంగా నష్టాన్ని మిగిల్చాయని, రైతుల కన్నీటికి వెల కట్టలేనిదని, ఓవైపు కేంద్ర ప్రభుత్వం, మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం రెండు కూడా సమన్వయంతో కలిసి రైతాంగాన్ని ఆదుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి జరిగినదా నష్టాన్ని వివరించి తగిన సహాయం చేసే విధంగా కృషి చేస్తామన్నారు. రైతులు కాయ కష్టం చేసి అప్పులు చేసి వేసిన పంటలు వరదలకు దెబ్బతిన్నాయని, అటువంటి రైతులకు రాజకీయాలకు అతీతంగా ఆదుకుంటామన్నారు. గత ప్రభుత్వం రైతులను విస్మరించారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి చర్చించి రాష్ట్ర రైతంగానికి తగిన న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర రక్షణ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, ఖమ్మం బిజెపి పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోద్ రావు, ఖమ్మం కలెక్టర్ ముజమ్ముల్లా ఖాన్, పలువురు ప్రజాప్రతినిధులు బిజెపి శ్రేణులు అధికారులు పాల్గొన్నారు.





## ఘనంగాఅంతర్జాతీయజర్నలిస్టుల దినోత్సవం



**భీమదేవరపల్లి/సెప్టెంబర్ 06(అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో శుక్రవారం అంతర్జాతీయ జర్నలిస్ట్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు మాట్ల హరికుమార్ కేక్ కట్ చేసి సీట్లు పంపిణీ చేశారు. జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు మాట్ల హరికుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులు ఐక్య పోరాటంతోనే హక్కులు సాధించుకోగలరని అన్నారు. అనంతరం స్థానిక నాయకులు మాట్ల హరి కుమార్ ను శాలువాతో ఘనంగా సత్కరించి, జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు మాడుగుల రామకృష్ణ, కనకం వెంకటేష్, మేకల శ్యామ్, నాయకులు ఆదరి రవీందర్, గజ్జల రమేష్, ఎల్తూరి ప్రేమ్ రాజ్, మాడుగుల వీరస్వామి, గోనెల సంపత్, బొల్లంపల్లి రాజు, తాడూరి చిరంజీవి, గుడికందుల రాజు, వల్లెపు రమేష్, పుల్ల రాంకుమార్, అందే సాల్మన్, రుద్రాక్ష సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంతోనే పరిపూర్ణ ఆరోగ్యం సాధ్యం



**జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) సెప్టెంబరు 06:** కిశోర బాలికలతో పాటు గర్భిణీలు, బాలింతలు పోషక విలువలు కలిగిన ఆహారంను తీసుక న్నప్పుడే సంపూర్ణ ఆరోగ్యం సాద్యమవుతుందని ఏఎన్ఎం కొంరమ్మ అన్నారు. పోషణమాసం సందర్భంగా మండలంలోని కుర్చపల్లి అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఏఎన్ఎం కొంరమ్మ మాట్లాడుతూ పోషకాహారం, గర్భిణీల్లో రక్తహీనత నివారణ తదితర అంశాలపై సంపూర్ణ అవగాహన కల్పించారు. గర్భిణీలు, బాలింతలు పోషక విలువలు కలిగిన ఆహారంను తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏడబ్ల్యూటీ శశిరేఖ, అంగన్వాడీ టీచర్లు విజయ, వనిత తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో పోషణమాసోత్సవం



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)సెప్టెంబర్ 06:** మండలంలోని వెల్ది గ్రామంలోని అంగన్వాడీ సెంటర్లలో శుక్రవారం ఆహార ప్రదర్శన నిర్వ హించడం జరిగింది. పోషణ మాసం సందర్భంగా బరువు తక్కువ పిల్లలకు న్యూట్రిషన్ ఫుడ్, బాలమృతం, బాలమృతం ప్లస్తో చేసిన ఐటమ్స్ అందజేశారు. అలాగే గర్భిణీలు, కిశోర బాలికల్లో రక్తహీనతను నివారించెందుకు పలు సూచనలు చేశారు. పప్పుల, ఆకు కూరగాయలు, పాలు, గుడ్లు వంటి పౌష్టిక ఆహారం తీసుకొ వాలని తెలిపారు. గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారము అందించే విధానంగా సూచనలు చెప్పడం జరిగింది. ఈకార్యక్రమంలో అంగన్వాడీ సూపర్ వైజర్, అంగన్వాడీ టీచర్స్ రజిత, యాదలక్ష్మి, రాజ్యలక్ష్మి, లావణ్య, పుష్ప, , పంచాయితీ కార్యదర్శి సాయి బాబా, ఆరోగ్యసిబ్బంది యశోద. ఆశాలు. పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# మీ సేవలను ఎన్నటికీ మర్చిపోము



**- బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుల సన్మానంలో హెచ్ఎం పద్మ**

**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 06(అక్షరం న్యూస్) :**

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు హెచ్ఎం పద్మ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా పరిషత్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు పద్మ ఆధ్వర్యంలో వారిని ఘనంగా శాలువాలతో సన్మానం చేసి వీడ్కోలు తెలిపారు ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఓదెల పాఠశాల నుండి బదిలీపై చిర్ర రవీందర్ జెడ్ పి హెచ్ ఎస పెగడ పెల్లికి వెళ్లారని,శ్రీమతి శారద స్కూల్ అసిస్టెంట్ హిందీ గా ప్రమోషన్ పొంది జడ్పీహెచ్ఎస్ పందిళ్ల పాఠశాలలకుబదిలీపై వెళ్ళారని, శ్రీ సురేష్ స్కూల్ అసిస్టెంట్గా తెలుగు ప్రమోషన్ పొంది జడ్పీహెచ్ఎస్ మల్యాల పాఠశాలకు బదిలీపై వెళ్ళారని, బండి కుమారస్వామి ఎస్ ఎ పి డి గా ప్రమోషన్ పై జడ్.పి.హెచ్.ఎస్ పెగడ పెల్లి పాఠశాలకు బదిలీ అయ్యారు. అదేవిధంగా ఆఫీస్ సబార్డినేట్ శంకరయ్య బదిలీపై జెడ్పిహెచ్ఎస్ పొత్కపల్లి పాఠశాలకు వెళ్లారు అని తెలిపారు. వారందరూ ఓదెల పాఠశాలలో చేసిన సేవల మర్చిపోలేని అని అన్నారు .ఈ కార్యక్రమంలోమాజీ ఎస్ఎంసి చైర్మన్ శ్రీ ఇ ప్పనపల్లి వెంకటేశ్వర్లు ,ఉపాధ్యాయులు, సీఆర్పీలువిద్యార్థులు. పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు..





**- వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్వర్యంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన లైన్స్ క్లబ్ ప్రతినిధులు..**

**ఖమ్మం/ వైరా సెప్టెంబర్ 6 (అక్షరంన్యూస్):** వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్ తోటకూర శ్రీకాంత్ అధ్వర్యంలో సెప్టెంబర్ 5 న సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా 15 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పట్ల సమాజం లో జరుగుతున్న అపోహలు తొలిగించారు చేడు మాధ్యమాలు గురించి తెలియజేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ దేశ అభివృద్ధికి విద్యార్థులు ను మంచి భావి భారత పౌరులు గా తీర్చిదిద్దటం లో ఉపాధ్యాయులు ది ముఖ్యపాత్ర అన్నారు. ఉపాధ్యాయులు దేశానికి వెన్నుముక లాంటి వారు అని తెలియజేశారు.

లయన్ డాక్టర్ కొరకొప్పుల శ్రీధర్ గౌడ్ పుట్టినరోజు సందర్భం గా కేక్ కట్ చేసి కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న ఏన్కూర్ కి చెందిన నాగలక్ష్మి కి 5000 రూపాయలను వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో జి ఎస్ టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు, డిజిఎస్ లగడపాటి ప్రభాకరరావు, డిసి కొమ్మినేని శివప్రసాద్, గంగవరపు కిషన్, సెక్రటరీ జాలా పుల్లారావు, ట్రెజరర్ వుయ్యూరు రామకృష్ణ, దేవభక్తుని రవీంద్ర సన్మాన గ్రహీతలు పొన్నం నరసింహారావు గుడపాటి సూర్యం డి. సత్యనారాయణ పాలకుర్తి భాస్కరావు ప్రేమ్ రెడ్డి డేవిడ్ రాజు సనత్ బి. సత్యనారాయణ, అప్పమ్మ నాగరాణి పొదిల పద్మా గాజుల అరుణ వై. పద్మా తదితరులు పాల్గొన్నారు.

# వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం

ఖమ్మం/వైరా సెప్టెంబర్ 6( అక్షరంన్యూస్)

విద్యార్థుల్లో చిన్ననాటి నుంచి మంచి లక్షణాలు అలవాడినట్లయితే వారు భారత పౌరులుగా తీర్చిదిద్దబడతారని ఉపాధ్యాయులు నేర్పేటువంటి విషయాలు విద్యార్థులు గుర్తుంచుకొని వారి జీవితాలను ఉత్తమంగా తీర్చిదిద్దుకోగలుగుతారని తద్వారా తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పేరు ప్రతిష్టలు తీసుకొని వస్తారని పాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు కొల్లా రాంబాబు అధ్యక్షతన జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడినారు.ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులను సన్మానించి తల్లి తండ్రి తర్వాత గురువుకి ఎంతో ప్రాముఖ్యత ఇచ్చారని ఆ విధంగా ఉపాధ్యాయులు కూడా కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి మరికంటి రాంగోపాల్, జిఎస్టి కోఆర్డినేటర్ యు శ్యాంబాబు, జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్రరావు, డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్, మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, నూకల ప్రసాద్, డాక్టర్ కోటయ్య ,ఏపూరి రాజారావు, కొమిరిశెట్టి శ్రీధర్, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, కట్ల సురేష్ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియచేయగా ఉపాధ్యాయులు రాయల నాగేశ్వరరావు, దొడ్డ వరప్రసాద్, బోనాల వెంకటేశ్వర్లు, బండారు సరిత, సుధా సరస్వతి తదితరులు సన్మానం పొందారు.



# జర్నలిస్టులకు నిత్యావసర సరుకులు పంపిణీ ..





**ఖమ్మం /తల్లాడ సెప్టెంబర్ 6 (అక్షరంన్యూస్):** మున్నేరు ముంపు ప్రాంతాలలో నష్టపోయిన జర్నలిస్ట్ కుటుంబాలకు బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేరెళ్ళ శ్రీనివాస్,సీనియర్ జర్నలిస్టు పప్పుల వేణుగోపాల్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా

నేరెళ్ళ మాట్లాడుతూ...గత 5 రోజులనుండి ముంపు ప్రాంతాల్లో దుస్తులు,చీరలు, నైటీలు,భోజన వసతులు కల్పిస్తూ. అలాగే తోటి అడ్వకేట్స్ కు అండగా వున్నామని, ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా వుండి నాలుగవ స్థంబంగా నిలబడి నిత్యం వార్తల్ని ప్రజలకు చేరవేసే జర్నలిస్ట్ లకు మున్నేరు పొంగి వరదల కారణంగా నష్ట పోవడం జరిగిందని, మా వంతుగా నిత్యావసర వస్తువులు బార్ ఛాంబర్ లో ఇవ్వటం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడ్వకెట్స్ తాళ్లూరి దిలీప్, గోపి, మొజెస్ క్రిష్టఫర్ దంపతులు, పసుపులేటి శ్రీనివాస్ రావు, కొండపల్లి శ్రీనివాసరావు, బిళ్ళ శ్రీనివాస రావు,బ్రహ్మం, ఇజ్జగాని శ్రీనివాసరావు, యుగంధర్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన ఎంపీ





**- అందరికీ అండగా ఉంటామని అభయం..**

**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 6 (అక్షరంన్యూస్):** ఖమ్మం రూరల్: ఇటీవల ఆకేరు వాగు ఉప్పొంగి ఖమ్మ%శీ% రూరల్ మండలం కస్నాతండా ప్రజలు తీవ్రంగా నష్టపోగా.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురా%శీ%రెడ్డి శుక్రవారం నిత్యావసర సరుకుల కిట్లను పంపిణీ చేశారు. బియ్యం, ఉల్లిగడ్డలు, పప్పు, ఉప్పు, కారం, వంట నూనె, టీ పొడి, పేస్టు, బ్రష్, జెట్ కాయిల్స్, దుప్పట్లతో కూడిన సంచులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురా%శీ% రెడ్డి మాట్లాడుతూ.. అనుకోని వరద విపత్తుతో ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారని.. వారందరికీ ప్రభుత్వ%శీ% అండగా ఉంటుందని అన్నారు. సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరుస్తామని తెలిపారు. వ్యక్తిగతంగా తాను కూడా.. సహాయ, సహకారాలు అందిస్తానని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, నాయకులు బానోతు పాపా నాయక్, యువజన నేత బానోతు ఉత్తేజ్ తదితరులు పాల్గొన్నారు.

# అమరుల ఆశయ సాధనకు కృషి చేయడమే నిజమైన నివాళి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు**



**ఖమ్మం/ వైరా సెప్టెంబర్ 6 (అక్షరంన్యూస్)**వైరా :సిపిఎం నాయకుడిగా,మధిర ప్రాంత వ్యవసాయ కార్మికోద్యమ నిర్మాతగా ఎదిగిన అమరజీవి గరిడేపల్లి వెంకటేశ్వర్లు ఆశయ సాధనకు కృషి చేయడమే ఆయన కు మనమిచ్చే నిజమైన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. గురువారం రాత్రి విప్పలమడక గ్రామ సిపిఎం కార్యాలయ ఆవరణ లో గ్రామ మాజీ సర్పంచ్ తుమ్మల జాన్ పాపయ్య అధ్యక్షతన జరిగిన గరిడేపల్లి వెంకటేశ్వర్లు 19 వ వర్ధంతి సభ లో రాంబాబు పాల్గొని ప్రసంగించారు. పెట్టుబడిదారీ సమాజం ఉన్నంత వరకు కమ్యూనిస్టుల పోరాటాలు కొనసాగుతూనే ఉంటాయని , కమ్యూనిస్టులు అధికారం లోకి రావటం ప్రజా నిర్ణయమని అన్నారు. పెట్టుబడి దారి వ్యవస్థలో కూడా కమ్యూనిస్టులు అవినీతి మరక లేని ఆదర్శ పాలన చేసిన చరిత్ర ఉన్నదని అన్నారు. రైతు రుణ మాఫీ కలేదన్నా, రైతు భరోసా , రేషన్ కార్డు, ఆసరా పెన్షన్లు రాక పోయినా గ్రామం నుండి హైద్రాబాద్ దాకా నినదించి ప్రభుత్వానికి కళ్ళు తెరిపించేది కమ్యూనిస్టు లే నని అన్నారు. కరోనా ,వరదలు ప్రకృతి ప్రకోపాలు వచ్చినా ముందుండి ప్రజలకు సేవ చేయట మే తమ లక్ష్యమన్నారు. బలహీన వర్గాల కుటుంబం లో జన్మించిన గరిడేపల్లి బలమైన కమ్యూనిస్టు ఉద్యమాల కు నాయకుడు అయ్యారని అన్నారు. విప్పలమడక లో 23 ఎకరాల భూమి ఇళ్ల స్థలాల కోసం పోరాడి సాధించినా, బంచరాయి భూములను దళితులకు పంపిణీ చేసినా ,గ్రామాభివృద్ధి లో గ్రామ కమ్యూనిస్టు పార్టీ ( మార్క్సిస్టు) దాని నాయకుడు గరిడేపల్లి చెరగని ముద్ర వేశారని అన్నారు. ఆయన మరణానంతరం కూడా గ్రామాన్ని ఆ ఉద్యమ బాటలో నడుపుతున్న సిపిఎం శాఖ ను అభినందించారు. తొలుత గరిడేపల్లి విగ్రహానికి పూలమాల లు వేసి నివాళు లర్పించారు. అనంతరం పార్టీ స్తూపం పై సీనియర్ నాయకుడు తుమ్మల జాన్ పాపయ్య అరుణ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమం లో మాజీ సర్పంచ్ పారుపల్లి కృష్ణారావు, సిపిఎం మండల కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు, కౌలు రైతుల సంఘం నాయకులు యనమద్ది రామకృష్ణ, రుద్రాక్షల వెంకటా చారి, రైతు సంఘం మండల అధ్యక్షులు మేడా శరాబంధి, గరిడేపల్లి పుల్లారావు, సుబ్బారావు, ఇనపనూరి శ్రీను, ఇమ్మడి బాబురావు, మోతిపల్లి రామారావు, చావా వెంకటేశ్వర్లు, బాణాల కృష్ణమ్మా చారి, షేక్ జానిమియా, ఎదుల్ల నాగేశ్వరావు,నాగేంద్ర బాబు, మురళీ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**స్పెషల్ ఆఫీసర్ ఆర్ డి ఓ: మన్నె ప్రభాకర్**





కామారెడ్డిజిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 6/అక్షరంన్యూస్:ఇటీవల కురిసిన భారీ వ ర్షాలకు సీజనల్ వ్యాధులు ప్రబలే అవకా శం ఉంటుందని ప్రజలు అప్రమత్తంగా ఉం డాలని స్పెషల్ ఆఫీసర్ ఆర్ డి ఓ మన్నే ప్ర భాకర్ సూచించారు ఫ్రైడేడ్రైడే కార్యక్రమం లో భాగంగా ఆయన శుక్రవారం మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు ఎంపీ ఓ ప్రకాష్ తో కలిసి ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని పలు వా ర్డులతో పాటు మున్సిపల్ పరిధిలోని బా లాజీ నగర్ తండా మత్త మాల్ గ్రామపంచా యతీ ఆరోగ్య కేంద్రంతో పాటుప్రాథమిక పా ఠశాల అంగన్వాడి సెంటర్ పరిసరాలను ప రిశీలించారు ఈ సందర్భంగాఆయనమా ట్లాడుతూ నీరు నిల్వలేకుండా పరిసరాల ను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేవి ధంగా చూసుకోవాలని సూచించారు పరి సరాలలో పిచ్చి మొక్కలు నీటి నిలువ వల్ల దోమలు వృద్ధి చెంది డెంగ్యూ మలేరియా చికెన్ గునియాతో పాటు విష జ్వరాలు సోకే అవకాశం ఉంటుందని సూచించారు ఈ కార్యక్రమంలో మత్త మాల్ పి హెచ్ సి వైద్యులు డాక్టర్ శరత్ కుమార్ అంగన్వాడి కార్యకర్తలు ఆశ వర్కర్లు గ్రామ పంచాయ తీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు

## వైరా ప్రజల సహకారంతో మున్నేరు వరద బాధిత కుటుంబాలకు సిపిఎం ఆధ్వర్యంలో దుస్తులు, నిత్యావసరాల పంపిణీ



**ఖమ్మం/ వైరా సెప్టెంబర్ 6 (అక్షరంన్యూస్):** వైరా : శని ఆదివారాల్లో కురిసిన భారీ వర్షాల మున్నేరు వరద బాధిత కుటుంబాలకు సిపిఎం పిలుపు మేరకు వైరా బోడేపూడి భవన్ కు

అనేక మంది తమకు తోచిన విధంగా వస్తు రూపం లో అందజేయడం జరిగింది. శుక్రవారం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్ కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎంపీపీ,బొంతు సమత, మచ్చా మణి చింతనిప్పు చలపతిరావు పట్టణ కమిటీ సభ్యులు కొంగర సుధాకర్, ప్రజా సంఘాల నాయకులు, మాడపాటి సుజాత,యనమద్ది రామకృష్ణ , వివేక్, రాజేష్, సంక్రాంతి వినయ్ బృందం ఖమ్మం లో బాధితులకు అందజేయడం జరిగింది, వస్తు రూపం లో సహకరించిన ప్రతిఒక్కరికీ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్ ధన్యవాదాలు తెలిపారు.